

# సార్ధకమైన బాంధవ్యాలను నిర్మించుట

ఇతరులతో మనకు సార్ధకమైన బాంధవ్యం కలిగియున్నప్పుడే వారిని సంరక్షించగల సామర్ధ్యం మనలో అధికమగును.

ఇతరులకు పరిచర్యచేయుటకు మనము ఆహ్వానింపబడుట వలన వారితో ఆదరణపూర్వకమైన బాంధవ్యమును నిర్మించుకొనుటకు మనకు అవకాశము కలుగును—ఆవిధమైన బాంధవ్యమువలన వారు మన సహాయమును కోరుటకుగాని, అంగీకరించుటకు గాని, ఇబ్బంది పడరు. ఆ విధమైన బాంధవ్యమును పెంపొందించుకొనుటకు మనము ప్రయత్నము చేసినప్పుడు, దేవుడు ఆ బాంధవ్యానికి ఇరువైపులనున్న వారి జీవితాలను చైతన్యవంతం చేయగల సమర్ధుడు.

"విశేషమైన బాంధవ్యము లేనిచో, విశేషమైన చైతన్యము లేదు." అని, ఉపచార సమాజము యొక్క ప్రధమ అధ్యక్షత్వములోని మొదటి సలహాదారిణి, షారాన్ యూబాంక్, అన్నారు. మనము చేయు సేవల వలన ఇతరుల జీవితాలు రూపాంతరము చెందునట్లు; వారు స్వస్థతను కోరుటయందు, ఆలకించుట యందు, సహకరించుటయందు, గౌరవించుటయందు, మనస్ఫూర్తిగా నాటబడియుండ వలెను. [1]

సార్ధకమైన బాంధవ్యాలు అనగా పన్నాగములు కావు. అవి కనికరము, హృదయపూర్వక కృషి మరియు నటనలేని ప్రేమ". (సి & ని 121:41). [2]

బాంధవ్యాలను నిర్మించుటకు, మరియు బలపరచుటకు మార్గములు:

"మనము ఒక్క సారి ఒక్క వ్యక్తితోనే `` బాంధవ్యము నిర్మించుకొందుము." అని, పన్నెండుమంది అపోస్తులుల సమూహములోని ఎల్డర్ డీటర్ ఎఫ్. ఉక్డార్ఫ్ అన్నారు. [3] మనము పరిచర్యచేయు వారితో సార్ధకమైన బాంధవ్యాలు నిర్మించుకొనుటకు శ్రమ పడుపడునప్పుడు పరిశుద్ధాత్మ మనలను నడిపించగలడు. ఈ క్రింది సలహాలు ఎల్డర్ ఉక్డార్ఫ్ అందించిన నమూనా యొక్క మూలము ననుసరించియున్నవి. [4]

- **వారిని గూర్చి తెలుసుకొనుడి**

అధ్యక్షుడు ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ (1899-1994) బోధించినట్లు, నీకు బాగుగా పరిచయం లేని వారికి నీవు బాగుగా సేవ చేయలేవు. వారి కుటుంబంలోని ప్రతి ఒక్కరి పేరును, నీవు తెలుసుకోవాలి. మరియు, వారి పుట్టిన తేదీలు, బాప్తీస్మపు తేదీలు, వివాహ తేదీలు మొదలైన ముఖ్యమైన సందర్భాలు కూడా తెలుసుకోవాలని సలహా ఇస్తున్నాడు. ఆయా ప్రత్యేక దినాలలో ఆయా కుటుంబ సభ్యులకు శుభాశీస్సులు తెలుపడానికి, ఉత్తరం ద్వారానో, లేక ఫోనులోనో

పలకరించడానికి, మరియు వారిలో ప్రత్యేక ఘనత, గెలుపు సాధించిన వారిని అభినందించడానికి, అవకాశం లభిస్తుంది. [5]

- **వారితో కలిసి సమయం గడపండి**

బాంధవ్యము పెంపొందడానికి కొంత సమయం పడుతుంది. ఆ అనుబంధం కొనసాగడానికి అవకాశాలను వెదకండి. ఇతరులతో సత్సంబంధ బాంధవ్యాలు నెలకొల్పుకొనడానికి ముందు వారి యొక్క క్షేమంకోరే వ్యక్తిగా గుర్తింపబడుట అవసరము అని అధ్యయనాలు తెలుపుచున్నవి. [6] కనుక, మీతో పాటు సేవకు పిలువ బడిన వారితోకూడా కలిసి సమైక్యంగా దర్శించండి. సంఘు సమావేశములందు వారితో కలిసి మాట్లాడండి. ఇంకా, ఇతర సానుకూల పద్ధతులు— ఉదాహరణకు, ఈమెయిల్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, స్కైప్, ఫోను ద్వారా, లేక శుభవచనములతో వారిని పలకరించండి. సృజనాత్మకమైన చిన్నచిన్న పలకరింపులలోని శక్తిని గూర్చి చెప్పుచు, పన్నెండుమంది అపోస్తులుర సమూహ సభ్యుడు, ఎల్డర్ రిచార్డ్ జి. స్కాట్ (1928-2015), ఇలా అన్నాడు. “నా దైవగ్రంధమును తెరచినప్పుడు తరచూ అందులో నా భార్య జీనిన్ నాకోసం పెట్టిన చీటీలను నేను చదువు నప్పుడు వాటిలో ఆమె యొక్క ప్రేమపూరితమైన, వాక్యములు నాకు బలము, ఆదరణ, ప్రోత్సాహము కలిగించు అమూల్యమైన నిధులుగా కొనసాగుచున్నవి. [7]

మరియు, బాంధవ్యం అనగా ఇరువురి మధ్య ఏర్పడేది అని జ్ఞాపకముంచుకోవలెను. నీవు ప్రేమను, స్నేహాన్ని, అందించవచ్చును, కాని, ఎదుటి వ్యక్తి దానిని అంగీకరించి, చేయి కలిపితేనేగాని ఆ బాంధవ్యం అభివృద్ధి చెందదు. ఎదుటి వ్యక్తి మీ స్నేహాన్నిఅందుకోనియెడల ఒత్తిడి చేయవద్దు. సహృదయతతో నీవు చేసే ప్రయత్నాలను వారు గ్రహించే వరకు అతనికి, లేక ఆమెకు కొంత సమయం ఇవ్వాలి, అవసరమైతే మీ నాయకులను కలిసి, మీ మధ్య సార్ధకమైన బాంధవ్యం ఏర్పడగలదో లేదో సంప్రదించండి.

- **ఆదరించు ఉత్తర ప్రత్యుత్తరములు.**

సార్ధకమైన బాంధవ్యాలు నిర్మించుకొనడానికి పై పై పలకరింపులను దాటుకొని ముందుకువెళ్ళాలి. పై పై పలకరింపులలో ముక్తసరిగా ఉత్తర ప్రత్యుత్తరాలు, దినచర్యలు, వాతావరణ వివరాలు, మరియు చిన్న చిన్న విషయాలు పొడి పొడిగా ప్రస్తావించడం జరుగుతుంది. కానీ, మనసులోని భావాలను, నమ్మకాలను, ఆశయాలను పంచుకొనడం గాని, సత్సంబంధాలను పెంచుకొనే ఆసక్తి గాని, కనబడదు. పరమ తండ్రి తన భావాలను, ప్రణాళికలను, పంచుకొనుట ద్వారా పరస్పర అవగాహన గల ఒక ఆదర్శప్రాయమైన బాంధవ్యమును ఆయన తన కుమారునితోను, తన ప్రవక్తల ద్వారా మనతోను (ఆమోసు 3:7 చూడుడు) ఆయన నెలకొల్పియున్నాడు. (యోహాను 5:20 చూడుడు) మరియు అనుదిన సంఘటనలను మరియు జీవిత సమస్యలను గూర్చిన జ్ఞానమును పరిశుద్ధాత్మ యొక్క నడిపింపు ద్వారా పరస్పర అభిరుచులు కలియును. అదేవిధంగా అనుభవాలు పంచుకొనడం ద్వారా ఒకరిపై ఒకరికి అభిమానం పెంపొందును.

ఆలకించుట, అనునది మీ ఆదరణను తెలియచేయుటయందు కీలకమైన భాగము. [8] జాగ్రత్తగా విన్నప్పుడు మీకు ఇతరుల అవసరాలను గూర్చిన అవగాహన కలిగి, తద్వారా వారికి మీ వద్ద ప్రేమ, సహృదయత, భద్రత అధికమై, క్రీస్తునొద్దకు వారిని నడిపించుటకు సహాయపడు అవకాశాలు మీకు అధికమగును.

- **సమానతలతో పాటు, అసమానతలను కూడా గుర్తించండి.**

మన సంఘము, సభ్యులందరినీ ఒకే మూసలో రూపు దిద్ద కోరుచున్నదని కొందరు నమ్ముచున్నారు—అనగా, సభ్యులలో ప్రతి ఒక్కరు, ఒకేలా కనబడాలి, ఒకేలా భావించాలి, ఒకే విధంగా ఆలోచించాలి, మరియు అందరు ఒకేలా ప్రవర్తించాలి, అని వారు భావిస్తున్నారు. ఐతే, ఆ విధంగా సోదరులు ఒకరి నుండి ఒకరు వేరుగా ఉండునట్లు మనుష్యులను సృష్టించిన దేవుని మేధస్సును ఇటువంటి భావన వ్యతిరేకిస్తున్నదని ఎల్డర్ ఉక్డార్ఫ్ అన్నారు.

మనము ఈ వైవిధ్యతను ప్రయోజనకరంగా మలచుకొని, మన యొక్క వేరు వేరు తలాంతులను అభివృద్ధి పరచు కొనుచు ఒకరి నొకరము ప్రోత్సహించుకొని, మన తోటి శిష్యులను లేవనేత్తుటకు, మరియు బలపరచుటకు వాటిని ఉపయోగించుదము.

[9]దేవుడు ప్రేమించిన విధంగా ఇతరులను ప్రేమించాలంటే, దేవుడు వారిని ఏ విధంగా చూస్తున్నాడో అదే విధంగా చూడడానికి ప్రయత్నించడం అవసరం. అధ్యక్షుడు థామస్ ఎస్. మాన్సన్ (1927-2018) బోధించిన విధంగా, “ఇతరులను చూచినప్పుడు, వారు ప్రస్తుతము ఏమై యున్నారో అని కాకుండా వారు భవిషత్తులో ఏమి కాగలరో, అని చూడగల సామర్థ్యం మనము పెంపొందించుకోవలెను.” [10] దేవుడు చూచేవిధంగా ఇతరులను చూడడానికి సహాయము పొందుట కొరకు మనము ప్రార్ధించ వచ్చును. అభివృద్ధి చెందుటకు

ఇతరులకున్న శక్తి సామర్ధ్యములను బట్టి వారిని గౌరవించినప్పుడు వారు నిజంగా ఆ స్థితికి ఎదగ గలరు. [11]

- **వారికి సేవ చేయండి.**

మీరు పరిచర్య చేయు వారి యొక్క అవసరాలకు స్పందించండి, మీ సమయాన్ని, మీ తెలివితేటల్ని, వారి యొక్క అవసరం కోసం, లేక సంరక్షణ కోసం వినియోగించడానికి సుముఖంగా ఉండండి. ఏదైనా అత్యవసర పరిస్థితిలోగాని, అనారోగ్య పరిస్థితిలోగాని, ఒత్తిడిలోగాని, సహాయము అవసరమైయున్నవారిని ఆదరించడానికి, ఆదుకోడానికి, మీరు సంసిద్ధులై యుండండి. ఒక్కోసారి మరీ ఎక్కువ బాంధవ్యాలకు మనము ప్రతిస్పందిస్తుంటాము. అటువంటి సమయాలలో ఇతరుల ఒత్తిడి వలన కాకుండా దేవుడిచ్చిన స్వేచ్ఛను ఉపయోగించి మీరు చేయవలసినది చేయండి. (2 నీఫై 2:14). అపోస్తలుడైన యోహాను బోధించినట్లు దేవుడు మొదట మనలను ప్రేమించినందు వలన మనము ఆయనను ప్రేమించుచున్నాము. (1 యోహాను 4:19 చూడుడు). మన సేవా కార్యముల ద్వారా ఇతరులు మన యొక్క నిజమైన ప్రేమను గమనించినప్పుడు వారి హృదయములు కరిగి, ప్రేమ మరియు నమ్మకము వారిలో అధికమగును. [12] ఈ విధంగా సత్సంబంధాలు నిర్మించబడునట్లు దయగల పనులు అంచెలంచెలుగా పెరుగును.

- **రక్షకుడు చేసినట్లుగా పరిచర్య చేయుడి**

యేసు క్రీస్తు తన శిష్యులతో సార్ధకమైన బాంధవ్యమును నిర్మించెను (యోహాను 11:5 చూడుము). ఆయన వారిని యెరిగి యుండెను. (యోహాను 1:47-48). ఆయన వారితో సమయము గడిపెను (లూకా 24:13-31 చూడుము). ఆయన యొక్క ఉత్తర ప్రత్యుత్తరములు పై పై పలకరింపులను మించి యుండెను. (యోహాను 15:15). ఆయన వారి వైవిధ్యములను గుర్తించెను. (మత్తయి 9:10) మరియు వారిలోని శక్తిని పరిగణించెను. (యోహాను 17:23 చూడుము). ఆయన అందరికీ ప్రభువైనప్పటికి, తాను పరిచర్య చేయించుకొనుటకు రాలేదు, కాని, పరిచర్య చేయుటకే వచ్చితిని, అని ఆయన అందరికీ సేవ చేసెను. (మార్కు 10:42-45).

ఎవరికి సేవ చేయుటకు మీరు పిలువబడితిరో, వారితో బలమైన బాంధవ్యము నిర్మించుకొనడానికి మీరు ఏమి చేయుదురు?

**వివరాలు**


1. "మానవతా సేవలు, బాంధవ్యములో నాటబడియుండ వలెను, అని షారాన్ యూబాంక్ అంటున్నారు," (mormonnewsroom.org)

2. "పరిచర్య సూత్రములు: కనికరముతో ఆదుకొనుట," లియహోన, జులై 2018, 6-9.

3. డీటర్ ఎఫ్. ఉక్డార్ఫ్, "అతి ముఖ్యమైన విషయాలను గూర్చి," లియహోన, నవంబరు 2010, 22 చూడుము.

4. ఎజ్రా టాఫ్ట్ బెన్సన్, "సంఘపు గృహ బోధకుల కొరకు," ఎన్సైన్, మే 1987, 50.

5. చాళ్స్ ఎ. విల్కిన్సన్ మరియు లారెన్ హెచ్. గ్రిల్, " మమకారము చూపించుట: ప్రేమగల సందేశాల యొక్క పదజాలం, అనుబంధాలు పెంచుకొనుట: బాంధవ్యాలు, ఉత్తర ప్రత్యుత్తరాల యొక్క పఠనలు. సంపాదకులు: క్యాతలీన్ ఎం. గాల్విన్, 5వ ప్రచురణ. (2011), 164–73.

6. రిచార్డ్ జి. స్కాట్, "వివాహము యొక్క అనంత సౌభాగ్యం." లియహోన, మే 2011, 96

7. "పరిచర్య సూత్రములు: మంచి శ్రోతలు అనుసరించే ఐదు విషయాలు."   లియహోన, జూన్ 2018, 6-9.

8. డీటర్ ఎఫ్. ఉక్డార్ఫ్, "నాలుగు బిరుదులు," లియహోన, మే 2013, 59

9. థామస్ ఎస్. మాన్సన్, "ఇతరులను వారు ఎంతటి వారు కాగలరో, అని చూడండి." లియహోన నవంబరు 2012, 69.

10. టెరెన్స్ ఆర్. మిషెల్ మరియు డెనిస్ డేనియల్స్, "ప్రేరేపణ", లో చూడుము Handbook of Psychology, vol. 12, ed. Walter C. Borman and others (2003), 229.

11. See Edward J. Lawler, Rebecca Ford, and Michael D. Large, "Unilateral Initiatives as a Conflict Resolution Strategy," Social Psychology Quarterly, vol. 62, no. 3 (Sept. 1999), 240–56.



© 2018 by Intellectual Reserve, Inc. All rights reserved. Printed in USA. English approval: 6/17. Translation approval: 6/17. Translation of *Ministering Principles, August 2018.* Telugu. 15051 421